సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
గురువారం | 21 | మార్చి | 2024 | పేజీలు : 10



## గవర్నర్‌కు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కొండా సురేఖ

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 20, మేజర్ న్యూస్: తెలంగాణ గవర్నర్ గా సిపి రాధాకృష్ణన్‌కు బుధవారం మంత్రి కొండా సురేఖ శుభాకాంక్షలు తెలిపారు. రాజ్ భవన్ లో నిర్వహించిన తెలంగాణ గవర్నర్ సిపి రాధకృష్ణన్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి అటవీ,పర్యావరణ , దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హాజరైన్నారు. పదవీ బాధ్యతలు చేపట్టిన గవర్నర్ కు మంత్రి కొండా సురేఖశుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ యజ్ఞానికి సంపూర్ణ సహకారం అందించాలని గవర్నర్‌ను కోరారు.





# కరుణించాల్సిన తరుణమిదే

**గెలుపోటములను నిర్దేశించేది మహిళా ఓటర్లే....**

**వరంగల్, మానుకోట పార్లమెంట్ పరిధిలో మహిళ ఓట్లే అధికం**

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 20, మేజర్ న్యూస్....

అవకాశాల్లో సగం అంటున్న మహిళలు వరంగల్, మానుకోట పార్లమెంట్ పరిధిలో మహిళల ఓట్లే అధికంగా ఉన్నాయి. అభ్యర్థుల గెలుపోటములకు వీరి ఓట్లే కీలకం. నిర్ణయాధికారం ఆమె చేతిలో ఉంది. దీంతో వరంగల్, మానుకోట పార్లమెంట్ పరిధిలో అతివల ఓటే శాసనంగా మారబోతోంది. ఓటరు జాబితాను పరిశీలిస్తే అతివల ఓటు శక్తి నేతల తలరాత మారుస్తుందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. వరంగల్, మానుకోట ఎంపి స్థానాల పరిధిలో మహిళలే ఎక్కువగా ఓటు హక్కును కలిగి ఉన్నారు. నిర్ణయాత్మక శక్తి గా ఎదిగి మిగతా 2లో..



# మీ ఓటు మోదీ కోసమే

**పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలందరు అభివృద్ధికి పట్టం కట్టాలి**

**మాజీ ఎమ్మెల్యే , బిజేపి నాయకులు ఆరూరి రమేష్**

2 లో





## కావాలనే విద్యార్థులను బలి చేశారా

**ముందస్తు ప్రణాళికతోనే 10 పరీక్ష కేంద్రంలో స్క్వాడ్ బృందం హల్ చల్**

**ఓ అధికారి కక్ష సాధింపునకు నలుగురు విద్యార్థులు బలి**

**సూత్రదారి' గత పరీక్షల్లో ఓ సీఎస్ అని వినికిడి**

**ఇన్విజిలేటర్లకు రెమ్యునరేషన్ ఎగురవేసిన ప్రబుద్ధుడే ఆ అధికారి**

2 లో

సూర్య
SURYAA
విలేకరులు కావలెను

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలో న్యూస్ కంట్రిబ్యూటర్లు గా పనిచేయుటకు ఆసక్తిగల అభ్యర్ధుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం. స్థానిక సమస్యల పట్ల అవగాహన,తెలుగుభాషలో ప్రావీణ్యం కలిగిన అభ్యర్ధులు అర్హులు.

జయశంకర్ జిల్లా పరిధిలోని :
రేగొండ, చిట్యాల, టేకుమట్ల, మొగుళ్ళపల్లి, మహాముత్తారం, పలిమెల, మహాదేవపూర్, కాళేశ్వరం,
మండలాల నుండి ఆసక్తి కలవారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించగలరు.

Cell: 9949749675

# కరుణించాల్సిన తరుణమిదే



మొదటి పేజీ తరువాయి..

అభ్యర్థుల గెలుపు ఓటములను తారుమారు చేసే సత్తాను తమ హక్కు రూపంలో చూపించబోతున్నారు. అభ్యర్థుల గెలుపు ఓటములను ప్రభావితం చేయడంలో వీరిదే గణనీయ పాత్ర ఉండనుంది. ఎన్నికల్లో పోటీ చేయనున్న అభ్యర్థులు వీరి కరుణ మీదనే గంపెడాశల్ని పెట్టుకున్నారు.

### మహిళ ఓట్లే అధికం....

వరంగల్ లోక్ స్థానం, హనుమకొండ లోక్ సభ స్థానాలలో పురుష ఓటర్ల కంటే మహిళ ఓట్లే అధికంగా ఉన్నాయి. గత శాసన సభ ఎన్నికల్లో అత్యధికంగా మహిళలే పాల్గొన్నారు. వరంగల్ లోక్ సభ స్థానం పరిధిలో ఈ నెల 16వ తేది నాటికి 18లక్షల 16వేల 543 మంది ఓటర్లు ఉండగా వారిలో 8లక్ష 91వేల 940 మంది పురుషులు , 9 లక్షల 24వేల 208 మంది మహిళలు ఉన్నారు. అంటే వరంగల్ లోక్ సభ పరిధిలో 32వేల 268 మంది మహిళ ఓటర్లు అధికం ఉన్నారు. మహబూబాబాద్ లోక్ సభ పరిధిలో 15లక్షల 26వేల 998 మంది ఉండగా పురుషులు 7లక్షల 45వేల 554 మంది, మహిళలు 7లక్ష 81 వేల 339 మంది మహిళ ఓటర్లు ఉన్నారు. అంటే మానుకోట లోక్ సభ పరిధిలో 35వేల 785 మంది మహిళలు ఎక్కువగా ఉన్నారు. అంతేకాకుండా వరంగల్ లోక్ సభ స్థానం పరిధిలో ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో గత శాసన సభ ఎన్నికల ఓటర్ల జాబితా తో పోలిస్తే ఇప్పుడు ఓటర్ల సంఖ్య పెరిగింది. ప్రస్తుతం వరంగల్ పార్లమెంట్ పరిధిలో 18లక్షల 16వేల 543 మంది ఓటర్లు ఉండగా అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆయా సెగ్మెంట్ లో 18లక్షల 8వేల 235 మంది మాత్రమే ఉన్నారు. 8వేల 308 మంది ఓటర్లు పెరిగారు. మహబూబాబాద్ లోక్ సభ స్థానం పరిధిలోని ఏడు నియోజకవర్గాల్లో ప్రస్తుతం 15లక్షల 26వేల 998 మంది ఓటర్లు ఉండగా , శాసన సభ ఎన్నికల సమయం లో 14లక్షల 68 వేల 18మంది ఉన్నారు. మొత్తంగా ఏడు అసెంబ్లీ సెగ్మెంట్ లో 58వేల 980 మంది ఓటర్లు పెరిగారు.

# మీ ఓటు మోదీ కోసమే

### పార్లమెంట్ ఎన్నికలలో ప్రజలందరు అభివృద్ధికి పట్టం కట్టాలి

### మాజీ ఎమ్మెల్యే, బిజేపి నాయకులు ఆరూరి రమేష్

### ఆరూరి ఆధ్వర్యంలో బిజేపిలో చేరిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు



హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 20, మేజర్ న్యూస్: రానున్న పార్లమెంట్ ఎన్నికలలో అభివృద్ధికి అండగానిలుస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజేపికి ప్రజలు ఓటు వేసి ఫీర్ ఎక్ బార్ మోడీ సర్కార్ కి మద్ధతుగా నిలవాలని మాజీ ఎమ్మెల్యే బిజేపి నాయకులు ఆరూరి రమేష్ అన్నారు. బుధవారం బిజేపి జిల్లా కార్యాలయంలో వర్ధన్నపేట నియోజకవర్గంలోని పలు గ్రామాల నుండి బీఆర్ఎస్ నాయకులు వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆధ్వర్యంలో బిజేపి రాష్ట్ర క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ మార్తినేని ధర్మారావు సమక్షంలో బిజేపిలో చేరారు. వారికి బిజేపి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా అహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, రావు అమరేందర్ రెడ్డి, తాళ్లపల్లి కుమారస్వామి, గడేపల్లి రాజేశ్వర్, కందగట్ల సత్యనారాయణ , ముత్తిరెడ్డి కేశవ రెడ్డి , చల్లా జైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# నిబంధనల మేరకే బ్యాంకు లావాదేవీలు జరగాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ సూర్య ప్రతినిధి, మార్చి 20, మేజర్ న్యూస్: ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నిబంధనల మేరకు నగదు లావాదేవీల నిర్వహణ ఉండాలని బ్యాంకర్లకు హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు.బుధవారం సాయంత్రం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని వివిధ బ్యాంకర్లతో సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ 50వేల రూపాయలకు మించి నగదును తీసుకునే ఖాతాదారులకు సూచనలు చేయాలని పేర్కొన్నారు. బ్యాంకు శాఖల మధ్య జరిగే నగదు రవాణా ఎన్నికల నిబంధనల మేరకు తూచా తప్పకుండా పాటించాలి అన్నారు. అనుమానాస్పద లావాదేవీల పై బ్యాంకర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. అలాంటి లావాదేవీలను జిల్లా ఎన్నికల అధికారికి నివేదించాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే బ్యాంకర్లు పోస్టల్ బ్యాలెట్ కు దరకాస్తు చేసుకోవాలని అన్నారు. బ్యాంకర్లు ఓటరు గుర్తింపు కార్డులను పొంది పోస్టల్ బ్యాలెట్కు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని కోరారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ బ్యాంకర్లు బ్యాంకులకు నగదు తరలించేటప్పుడు, తీసుకువచ్చేటప్పుడు నిబంధనలు తప్పకుండా పాటించాలని అన్నారు. నగదు తరలింపు గురించి వాహనాల నంబర్లతో పాటు ఎంత నగదు తరలిస్తున్నారనే సమాచారాన్ని సీ-విజిల్ యాప్ లో నమోదు చేయాలన్నారు. జిల్లా పరిధిలో, ఇతర జిల్లాలకు నగదు ను తరలించేటప్పుడు అందుకు సంబంధించిన సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు రాధిక గుప్తా, వెంకట్ రెడ్డి, డిఆర్వో వై.వి. గణేష్, ఎస్బీఐ, యూబీఐ, ఏపీజీవీబీ, కెనరా, ఇతర ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

# కావాలనే విద్యార్థులను బలి చేశారా

### ఘటనపై ఎలాంటి విచారణ లేకుండానే దాటవేస్తున్న అధికారులు

### ఉపాధ్యాయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారిన నలుగురు విద్యార్థుల డిబార్

భూపాలపల్లి సూర్య ప్రతినిధి మార్చి 20 మేజర్ న్యూస్: జిల్లాలోని గణపురం మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ 10వ తరగతి పరీక్షా కేంద్రాల్లో జరిగిన ఘటన ఉద్దేశపూర్వకంగానే ఓ అధికారి నిర్వాకంతో జరిగినట్లు తెలిసింది. ముందస్తు ప్రణాళికతోనే కొన్ని పాఠశాలల విద్యార్థులను టార్గెట్ చేసి బలి చేశారనే వాదనలు వినిపిస్తున్నాయి 21 పరీక్ష కేంద్రాల్లో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నప్పటికి ఓ జిల్లా స్థాయి అధికారి గత పదవ తరగతి పరీక్షల సందర్భంగా జరిగిన సంఘటనలను గుర్తు పెట్టుకొని పక్కాప్లాన్ వేసి ఓ పరీక్ష కేంద్రం పై కక్ష్యకట్టడంలో అభంశుభం తెలియని విద్యార్థులు బలిపశువులు అవుతూ తీవ్ర మనోవేదనకు గురైన పరిస్థితి దాపురించింది.కాగఆ అధికారి ఓ స్క్వాడ్ బృందాన్ని పరీక్ష కేంద్రానికి పంపించి గతంలో జిల్లాలో ఎన్నాడూలేని విధంగా సుమారు 2గంటల వరకు అక్కడే తిష్టవేయించేలా ఆదేశాలిచ్చి విద్యార్థుల జీవితాలతో చె లగాటమాడినట్లు ఉపాధ్యాయ వర్గాలు, తీవ్రంగా చర్చించుకుంటున్నాయి. గతంలో పది పరీక్షల సందర్భంగా పని చేసిన ఓ సీఎస్ 'సుత్రదారి' అనే అనుమానాలు పూర్తిస్థాయిలో వ్యక్తమవుతున్నాయి గతంలో గణపురం మండలంలో ఓ పరీక్ష కేంద్రంలో పనిచేసిన సీఎస్ ఈ మండలం పై కక్షగట్టి ప్రత్యేక దృష్టి పెట్టినట్లు విమర్శలు వినవస్తున్నాయి. తాను పనిచేస్తున్న సమయంలో ఇంటర్నల్ మార్కుల నుండి పరీక్షల వరకు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులను అన్నిరకాలుగా వేధించినట్లు ఆరోపణలు కూడా ఉన్నాయి. వారు అప్పుడు తన మాట వినకపోవడంతో ఇప్పుడున్న ఓ ఉపాధ్యాయ సంఘం నేతగా పలుమార్లు సస్పెండ్ అయి అర్హత లేకున్నా విద్యాశాఖలో ఓ జిల్లా స్థాయి పోస్ట్ లో చేరి ఆ అధికారంతో వారిపై కక్ష్యసాధించేందుకు ప్లాన్ చేశారని విమర్శలు వినవస్తున్నాయి అంతేకాకుండా తాను సీఎస్ గా పనిచేసిన సెంటర్ లో అప్పుడు విధులు నిర్వర్తించిన ఇన్విజిలేటర్లకు సైతం రెమ్యునరేజ్ షన్ ఇవ్వలేదని కొందరు ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేశారు.ఆ సమయంలో విద్యార్థులను డబ్బులు డిమాండ్ చేయగా అప్పటి విద్యార్థులు సదరు అధికారి పై నేరుగా టోల్ ఫ్రీ నెంబర్ కు ఫోన్ చేసి పిర్యాధు చేయగా అప్పటి డీఈవో విచారణ కూడా చేపట్టారు. దీంతో ఈ మండలం పై కక్ష పెంచుకుంటున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం అదే విధంగా గతంలో ఉపాధ్యాయ సంఘంలో ఆ అధికారి జిల్లా అధ్యక్షపదవికి పోటీచేయగా అతనికి సహకరించలేదని సంబంధిత ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘం నాయకుల పై అసహనంతో ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నట్లు పలువురు ఉపాధ్యాయులు ఆరోపిస్తున్నారు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందంలో ఓ అధికారి తాను విధుల్లో చేరినప్పటినుండి పలువివాదాల్లో తలదూర్చి అనేక అపవాదులు మూటకట్టుకున్నాడు. ఆర్అండ్ బీలోని పనిచేసిన తన తండ్రి పోస్టు కారుణ్య నియామకం ద్వారా పొంది జూనియర్ అసిస్టెంట్ గా విదుల్లో చేరి అంచెలంచెలుగా ప్రమోషన్లో ఎదుగుతూ ప్రస్తుతం మండల స్థాయి అధికారిగా చేరుకున్నాడు. ఆ అధికారి మహాదేవపూర్ మండలంలో పనిచేస్తున్న క్రమంలో అనేక భూ దందాల్లో ఆరోపణలు ఎదుర్కొన్నాడు. ఉదాహరణకు మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని 129.119లతో పాటు పలు సర్వే నెంబర్లలోని లావాణి పట్టాలకు, ఇండ్లకు పర్మిషన్లు ఇవ్వడం, పలువురు ఉద్యోగులకు ఇన్కమ్ ధృవీకరణ పత్రాలు జారీ తదితర వివిధ ఆరోపణలలో అప్పటి తహసీల్దార్ సదరు అధికారి పై కలెక్టర్ కు పిర్యాధు చేసినట్లు సమాచారం. కాగా ఈ అధికారి దురుసు ప్రవర్తనతో గతంలో మంథని ఏరియాలోని ఓ పోలీస్ రాణాలో కూడా కేసునమోదైనట్లు తెలిసింది. ఇలాంటి అధికారిని ఫ్లైయింగ్ స్వాడ్ బృందంలో పెట్టడం అందర్ని ఆశ్చర్యానికి గురిచే వస్తుంది. గత రెండు రోజుల క్రితం విద్యార్థుల పట్ల ఈ అధికారి




ప్రవర్తించిన తీరు ఇటు ఇన్విజిలేటర్లను. అటు విద్యార్థులను, వారి తల్లిదండ్రులను, జిల్లా ప్రజలను తీవ్ర ఆశ్చర్యానికి, ఆగ్రహానికి గురిచేసింది. ఇదిలా ఉండగా ఫ్లైయింగ్ స్క్వాడ్ లో మరో సభ్యుడు ఐదు మండలాలకు అతడే బాస్. అలాగే ఆ అధికారి స్వంత మండలంలోనే చాలా సంవత్సరాలుగా విధులు నిర్వర్తిస్తూ ఇక్కడే పాతుకుపోయాడు. అయిదు మండలాలకు ఇంచార్జ్ కావడంలో అతడు అక్కడా ఉండడు ఇక్కడా ఉండడనే విమర్శలు ఉన్నాయి. అతడి పై గతంలో పాఠశాలల ఎమ్మార్సీ నిధుల దుర్వనియోగం, విద్యావాలంటీర్ల నియామకాల్లో అక్రమాలకు పాల్పడ్డట్లు ఆరోపణలున్నాయి. వీటిపై పిర్యాధులు అందడంతో విజిలెన్స్ విచారణ జరిపి పూర్తి నివేదికను విద్యాశాఖ కమిషనర్ కు అందించినట్లు సమాచారం. కానీ ఎంక్వైరీ పూర్తైన చర్యలు తీసుకోవడంలో విద్యాశాఖ అధికారులు విఫలమైనట్లు ఉపాధ్యాయ సంఘాలు ఆరోపిస్తున్నాయి. కానీ ఆఅధికారి రెండు రోజుల క్రితం జరిగిన పరీక్షలో అధికార ఆహాన్ని ప్రదర్శించి విద్యార్థులను ముప్పుతిప్పల పెట్టినట్లు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇంత జరిగినా జిల్లా అధికారులు మాత్రం తమ తప్పును కప్పి పుచ్చుకునే ప్రయత్నం చేస్తూ దాటవేత ధోరణి ప్రదర్శిస్తున్నారు. మోడల్ పాఠశాలలో జరిగిన ఘటనపై ఇలాంటి విచారణ లేకుండానే స్క్వాడ్ బృందానికి క్లీన్ చిట్ ఇవ్వడం అందరిని విస్మయానికి గురిచేస్తుంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించి మోడల్ పాఠశాలలో జరిగిన సంఘటనపై విద్యార్థుల నుండి పూర్తి సమాచారం సేకరించి స్క్వాడ్ బృందంపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఆలయ అభివృద్ధికి సహకరించాలి



## సత్యనారాయణ స్వామి

## ఆలయ అభివృద్ధి కన్వీనర్‌గా చీదర వీరన్న

తొర్రూర్ మార్చ్ 20 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూర్ పట్టణం నుండి జిల్లా కేంద్రం కు వెళ్లే మార్గంలో కేవీబి నగర్ లో ఉన్న శ్రీ హరి హర క్షేత్రం అయ్యప్ప ఆలయ ప్రాంగణంలో నెలకొని ఉన్న శ్రీ రమా సత్యనారాయణ స్వామి ఆలయ అభివృద్ధి కన్వీనర్ గా చీదర. వీరన్న ను ఏర్పాటు చేసినట్లు హరిహర క్షేత్రం ఆలయ నిర్వహణ కమిటీ బాధ్యులు శ్రీ దారం ప్రసాద్ తెలిపారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ తొర్రూరు పరిసర ప్రాంతంలో మొదటిసారిగా ఆలయ ప్రాంగణంలో సత్యనారాయణ స్వామి ఆలయం ను ఏర్పాటు చేశామని భక్తులు సత్యనారాయణ స్వామి వ్రతములు ప్రత్యేక పర్వదినం లైన కార్తీక శ్రావణమాసంలో శుభ దినం లలో వ్రతములు పూజలు చేసుకుని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని అన్నారు. ఆలయ అభివృద్ధికి భక్తులు సహకరించాలని కోరారు.

సత్యనారాయణ స్వామి ఆలయ కన్వీనర్ చీదర వీరన్న మాట్లాడుతూ ఆలయ ప్రాంగణంలో ఉసిరిక చెట్లను కూడా ఏర్పాటు చేస్తున్నామని భక్తులు ఆలయంలో నిర్వహించే ప్రతి పూజాది కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని అన్నారు .ఈ కార్యక్రమంలో దారం .ప్రసాద్ పల్లపు. మధు,,కాంతల.సోమిరెడ్డి, ఇమ్మడి .రాంబాబు, వనమాల ..సురేష్ ,,,మాశెట్టి.. అశోక్, ,,తల్లాడ... హీరాధర్ ,,బిజ్జాల. వెంకటరమణ ,,రేగూరి ..శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

# గుడుంబా స్థావరాలు పై పోలీసుల దాడి

## వెంకటాపురం మండల ఎస్ఐ ఆర్ అశోక్

వెంకటాపురం నూగూరు మార్చి 20 మేజర్ న్యూస్: సూర్య ములుగు జిల్లా వెంకటాపురం మండలం పరిధిలో బుధవారం బెస్త గూడెం గ్రామ సమీపంలోని గోదావరి పరివాహక ప్రాంతంలో వ్యవసాయ భూమిలోని మెరప తోట దగ్గర ప్రభుత్వనిషేధిత గుడుంబా తయారు చేయుచున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు మండల ఎస్ ఐ ఆర్ అశోక్ ఆధ్వర్యంలో మా సిబ్బంది తో వెళ్లి తనికీలు నిర్వహించడం జరిగింది స్థావరాల వద్ద గుడుంబా తయారుచేస్తున్న చెన్నూరి రాజు తండ్రి లాలయ్య వయసు 50 సంవత్సరాలు గ్రామం బెస్త గూడెంఅను వ్యక్తి గుడుంబా తయారు చేస్తూ మా పోలీస్ పార్టీ ని చూసి వారు తయారు చేసిన అందాదా 18 లీటర్ల గుడుంబా కలిగిన క్యాన్, బాటిల్ లను పట్టుకొని పారిపోవుటకు ప్రయతించగా మా సిబ్బంది సహాయంతో అట్టి వ్యక్తి నీ పట్టుకొని వారి దగ్గర ఉన్న గుడుంబా ని స్వాధీనం చేసుకొవడం జరిగింది. అనంతరం పోలీసులు స్థావరాల చుట్టూ వెతకగా 50





లీటర్ల డ్రమ్ములు 10, 100 లీటర్ల డ్రమ్ములు 06 మొత్తం 16 డ్రమ్ములు నిండా బెల్లం పానకం 1600 లీటర్ల బెల్లం పానకం వెంటనే గ్రామానికి చెందిన యువత సహకారం తో బెల్లం పానకం పారబోసి, డ్రమ్ములను, గుడుంబా తయారీ కి సంబందించిన సామాన్లను ద్వాంసం చేయడం జరిగింది అనంతరం నిందితులను పోలీస్ స్టేషన్ కి తీసుకొని వచ్చి వారిపై కేసు నమోదు చేయడం జరిగింది.మండల ప్రజలు ఎవరైనా గుడుంబా తయారు చేసిన, బయట నుండి తెచ్చి అమ్మటం చేసిన కఠిన చర్యలు తీసుకుంటాము అని తెలియజేయడం జరిగింది. గుడుంబా గురించి సమాచారం తెలిసినట్లైతే పోలీస్ వారికి తెలియజేసి సహకరించి వలసిందిగా కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో సివిల్ పోలీసులు సిఆర్పిఎఫ్ పోలీసులు పాల్గొనడం జరిగింది.



## జిజ్ఞాస రాష్ట్రస్థాయి పోటీలకు వృక్షశాస్త్ర స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టు ఎంపిక

మహబూబాబాద్, టౌన్,మార్చి 20, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లాలోని నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర అధ్యాపకుడు డాక్టర్ టి. యుగంధర్ పర్యవేక్షణలో ' గ్రీన్ సింథసిస్ ఆఫ్ సిల్వర్ నానో పార్టికల్స్ యూజింగ్ అజాడిరక్ట ఇండికా (యల్)లీఫ్ ఎక్స్ట్రాక్ట్ విత్ క్యారెక్టరైజేషన్ బై యువి స్పెక్ట్రోస్కోపీ ఫర్ క్యాన్సర్ టార్గెటింగ్ ' అనే అంశంపై డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు బి.నవ్య, టి.అఖిల, కే.ఉదయశ్రీ, బి.ఉష, సాయిరాం, బి.వీరా సింగ్, ద్వితీయ సంవత్సరం చదువుతున్న పి. శ్రావణి జిజ్ఞాస స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టును రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక య్యారు. ఈ సందర్భంగా తేది 20.03.2024 న నిర్వహించిన సమావేశంలో ప్రాజెక్టు సూపర్వైజర్ డాక్టర్ టి.యుగంధర్ ను, విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి రాజు మరియు అధ్యాపకులు డా. వి.మమత, రామా రత్నమాల, డా. బి.బొంద్యాలు, బి.వెంకటేశ్వర్లు, డా. జి.శశికాంత్, సిహెచ్.మల్లేశం, వి.రాజేందర్, టి. నరహరి, పి.రామ్ రెడ్డి, డా. హతీరామ్, వీరు, ఉపేందర్, సంతోష్ రెడ్డి మరియు బోధనేతర సిబ్బంది తదితరులు విద్యార్థులను అభినందించారు.

## ఘనంగా ప్రపంచ పిచ్చుకల దినోత్సవం



మహబూబాబాద్, టౌన్, మార్చి 20, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లాలోని నూకల రామచంద్రారెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ ప్రపంచ పిచ్చుకల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి.రాజు మాట్లాడుతూ కాలుష్యం వల్ల ,రేడియేషన్ వల్ల ,గ్లోబల్ వార్మింగ్ వల్ల, ఊర పిచ్చుకల సంఖ్య క్రమంగా తగ్గుతుందని ప్రకృతి ప్రేమికులుగా వాటికి తగిన ఆహారం, నీరు, పిచ్చుక గూళ్ళు ఏర్పాటు చేసి వాటి జాతి అంతరించి పోకుండా రక్షించుకోవాలని అన్నారు . జంతు శాస్త్ర విభాగం అధిపతి బి.వెంకటేశ్వర్లు పిచ్చుకల మీద ఒక డాక్యుమెంటరీ ప్రదర్శించారు.ఈ సమావేశంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. మమత, డాక్టర్ టి .యుగంధర్ అధ్యాపకులు రామరత్నమాల, హతి రామ్, గ్రంథపాలకులు సిహెచ్ మల్లేశం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి శ్రేణులు



మహబూబాబాద్,టౌన్,మార్చి 20, మేజర్ న్యూస్ (సూర్య): జాటోత్ హుస్సేన్ నాయక్ జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ గా పదవి, భాద్యతలు స్వీకరించిన శుభ సందర్భంలోమానుకోట బిజెపి శ్రేణులు బయల్దేరి, హైదరాబాద్ లో వారి నివాసం లో మర్యాద పూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాలోతు బాలునాయక్, సిరికొండ సంపత్, చుక్క శ్యాంప్రసాద్, ధరంసోత్ కోటేష్, బానోతు సంతోష్ నాయక్, పొడగంటి నాగేంద్ర చారి, పొడగంటి వెంకటేష్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# అడవుల సంరక్షణ అత్యంత ప్రాధాన్యతగా భావించాలి

### ట్రైనీ ఎస్బిఓ లకు ఎఫ్డిఓ సూచన

### లక్నవరం ఏకో పార్కుల సందర్శించిన

### ట్రేని ఎఫ్బిఓ బృందం

గోవిందరావుపేట, మార్చి 20 (మేజర్ న్యూస్ సూర్య) : అడవుల సంరక్షణ అత్యంత ప్రాధాన్యత గల అంశమని, అడవుల సంరక్షణకు చిత్తశుద్ధితో కృషి





చేయాలని ములుగు ఎఫ్డిఓ ఎన్ జోగేందర్ అన్నారు. ప్రముఖ పర్యాటక కేంద్రమైన లక్నవరంలో 34 బ్యాచ్ శిక్షణ లో ఉన్న బీట్ అధికారులు ఫారెస్ట్ అకాడమీ డైరెక్టర్ గంగారెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పరిశీలించి, లక్నవరంలో స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ట్రైనింగ్ లో భాగంగా 8 కిలోమీటర్ల ట్రెక్కింగ్ ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్డిఓ జోగేందర్ మాట్లాడుతూ మానవ మనుగడ అడవులతోనే ముడిపడి ఉందని, మనుగడ



కోసం అడవుల సంరక్షణను బీట్ అధికారులు బాధ్యతగా భావించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ అధికారిని మాధవి శీతల్, సెక్షన్ అధికారి వేణుగోపాల్ రెడ్డి, బీట్ అధికారులు దీప్ లాల్, అర్జున్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ఠాను నాయక్ వర్ధంతి వేడుకలు

### నివాళులర్పించిన వరంగల్ జిల్లా గోర్ సేన

### అధ్యక్షుడు ధారావత్ కిషన్



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): తెలంగాణ సాయుధ పోరాట యోదుడు దున్నే వాడిదే భూమి ఆనే నినాదంతో రజాకార్ల చేతిలో వీర మరణం పొందిన జాటోతు ఠాను నాయక్ 74వ వర్ధంతి వేడుకలను బుధవారం సూర్యాపేట తండాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఠాను నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, వరంగల్ జిల్లా గోర్ సేన అధ్యక్షుడు ధారావత్ కిషన్, గోర్ సిక్వాడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బోడ కిషన్ నాయక్, మాజీ ఉప సర్పంచ్ శోభన్, మాజీ ఎంపిటిసి భద్రు, డీలర్ రఘు, బిపిఎం గుగులోత్ సుమన్, కార్యదర్శి భరత్, అంగన్వాడీ టీచర్ సునీత యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జాగృతిలో ఘనంగా స్వయం పరిపాలన



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట మండల కేంద్రంలోని జాగృతి విద్యానికేతన్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బుధవారం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యాబోధన అందించిన తీరు పలువురిని ఆకట్టుకుంది. డీఈవోగా సుశాంత్, ఎంఈఓగా సాయి జ్యోతి, పాఠశాల కరస్పాండెంట్‌గా పిట్టల అనన్యశ్రీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా హంస అక్షయ, ఉపాధ్యాయులుగా గాయత్రి, అభినయ, అక్షయ, అమూల్య, లాస్య, మన్విక్, రుత్విక్, అఖిల్, సాయి చరణ్, హారికలు వ్యవహరించారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ ఈగ సత్యనారాయణ అభినందించారు.కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గోదాదేవి, ఉపాధ్యా యులు శిరీష,గీత,కవిత, సరస్వతి,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను వసూళ్లలో వినూత్న నిరసనలు

### ముమ్మర ప్రయత్నాలు ప్రారంభించిన అధికారులు

### రాయితీ ప్రకటనతో వసూల్ పై ఆశలు

### గులాబీ పూలు ఇచ్చి వినూత్న నిరసన

### మున్సిపల్ కమిషనర్ పి. శాంతి కుమార్

తొర్రూర్ మార్చ్ 20 మేజర్ ను (సూర్య): మున్సిపాలిటీకి ప్రధాన ఆదాయ వనరైన ఆస్తి పన్ను వంద శాతం వసూలు చేయడమే లక్ష్యంగా, ముందు కెళ్తున్నామని మున్సిపల్ కమిషనర్ పి.శాంతి కుమార్ అన్నారు. బుధవారం తోర్రూర్ పట్టణంలోని పేరుకుపోయిన బకాయి వసూళ్లలో భాగంగా కొన్నింటిని సీజ్ చేశామని డప్పులతో వినూత నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని. గులాబీ పూలు ఇచ్చి టాక్స్ కట్టాలని వినూత నిరసన కార్యక్రమాలు చేపడుతున్నామని అన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ 2023 24 సంవత్సరానికి గాను భారీగా పేరుకుపోయిన ఆస్తి పన్ను దారులకు నోటీసులు ఇచ్చి రెండు మూడు రోజులుగా సంబంధిత పేరుకుపోయిన బకాయిదారులకు మౌఖికంగా చెప్తున్నా కానీ ఇంతవరకు టాక్స్ కట్టని సముదాయాలను సీజ్ చేయడం జరిగిందన్నారు. గులాబీ పూలు ఇచ్చి పేరుకుపోయిన మున్సిపల్ టాక్స్ కట్టాలని పూలతో నిరసన చేపట్టడం జరిగిందన్నారు. మున్సిపల్ శాఖ ఆస్తి



పన్నుపై అధిక మొత్తంలో పెనాల్టీ పైన 90% మినహాయింపు ఇస్తున్నందున అందరూ ఉపయోగించుకొని పేరుకుపోయిన తమ ఆస్తి పన్నులను 90 శాతం మినయింపుతో సకాలంలో చెల్లించి లబ్ధి పొందాలన్నారు. అలాగే పట్టణ అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ కట్ట స్వామి. హెల్త్ అసిస్టెంట్ రాజు. వార్డ్ ఆఫీసర్లు దేవేందర్. పట్టాభి. నవీన్. ఉపేంద్ర. రేణుక.బిల్ కలెక్టర్లు శంకర్. యాకయ్య. ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా

### డ్రైవర్ అక్కడికక్కడే మృతి

మంగపేట, మార్చి 20, సూర్య(మేజర్ న్యూస్):అదుపు తప్పి ట్రాక్టర్ బోల్తా పడి డ్రైవర్ మృతి చెందిన ఘటన మంగపేట మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం మండలంలోని జబ్బోనిగూడెం గ్రామ సమీపంలో బుధవారం ఉదయం ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తా పడడంతో మండల కేంద్రంలోని పొద్మూరుకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ ఎండీ.యాకూబ్ పాషా (40) మృతి చెందాడు. బోరు నర్సాపురం



గ్రామంలో పట్టా భూములలో ఇసుక తరలించేందుకు ( ఇసుక క్వారీ ) రోడ్డు కోసం భిక్షంపేట గ్రామ పంచాయతీ పరిధిలోని జబ్బోనిగూడెం సమీపంలోని ఓ రైతు భూమిలో నుండి మట్టి తరలిస్తున్నారు. ఈ క్రమంలో మట్టి లోడుతో వస్తున్న ట్రాక్టర్ అదుపు తప్పడంతో జబ్బోనిగూడెం సమీపంలో గల నర్సింహ సాగర్ ప్రాజెక్ట్ ఎడమ కాలువలో బోల్తా పడింది. దీంతో ట్రాక్టర్ డ్రైవర్ ఎండీ.యాకూబ్ పాషా ట్రాక్టర్ క్రింద ఇరుక్కుపోయి అక్కడికక్కడే మృతి



చెందాడు. సమాచారం తెలుసుకున్న మంగపేట ఎస్సై గోదరి రవి కుమార్ తమ సిబ్బందితో సంఘటనాస్థలంకు చేరుకుని ట్రాక్టర్ క్రింద ఉన్న మృతదేహాన్ని స్థానికుల సహకారంతో బయటకు తీశారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న మంగపేట పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం యాకూబ్ పాషా మృతదేహాన్ని ఏటూరునాగారం సామాజిక వైద్యశాలకు తరలించారు. మృతుడికి భార్య రేష్మ, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

# సింగరేణి సిఎండిని కలిసిన ఓసి 2 భూ నిర్వాసితులు



## పరిహారం ఇవ్వాలని వినతి

భూపాలపల్లి రూరల్ మార్చి 20 మేజర్ న్యూస్ సూర్య: హైదరాబాద్ లోనీ సింగరేణి కాలరీస్ ప్రధాన కార్యాలయంలో సింగరేణి సంస్థ చైర్మన్ బలరాం నాయక్ ను బుధవారం ఓసి 2 నిర్వాసితులైన పక్కిరిగడ్డ ఆకుదారువాడ రైతులు కలిసి వినతి పత్రం అందజేశారు.అతి త్వరలో నష్టపరిహారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఓసి 2 బ్లాస్టింగ్,దుమ్ము, దూలీలతో ఇండ్లు పగుళ్లు, అనేక మంది వ్యాధుల బారిన పడి చనిపోతున్నారని సీఎండీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా సిఎం డి బలరాం నాయక్ మాట్లాడుతూ మా డైరెక్టర్లు జీఎం లతో ఇంటర్నల్ సమావేశం ఏర్పాటు చేసి ఆకుదారివాడ, పకీరు గడ్డ రైతుల నష్టపరిహారం పై చర్చిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మా కష్టాలు, మేము పడుతున్న బాధలు,నష్టపరిహారం విషయాన్ని సీఎండీ దృష్టికి తెచ్చామని వివరించారు.10 రోజుల్లో నష్టపరిహారం విధానాలు ప్రకటించకపోతే ఓసి 2 ను అడ్డుకొని నిలిపివేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బుర్ర రమేష్, బుర్ర రాజయ్య,బుర్ర అనిల్, బుర్ర నాగరాజు,బుర్ర రాజు సెగ్గం శంకర్,కొల రాజమల్లు, భీమనపల్లి మహేందర్,బుర్ర మనోజ్, విస్లావత్ హతిరం, సీతనాయక్, యాకుబ్, ఆముదల రాంచందర్, బాలయ్య,సతీష్, అఫ్రోజ్, తదితరులు పాల్గొన్నారు.








## పార్లమెంట్ ఎన్నికల కోడ్ నేపధ్యంలో విస్తృతంగా తనిఖీలు

మహబూబాబాద్,టౌన్,మార్చి 20, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణంలోని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పట్టణంలోనిడిఎస్పీ ఎన్. తిరుపతిరావు ఆధ్వర్యంలో బుధవారం విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. మహబూబాబాద్ రైల్వే స్టేషన్, బస్టాండ్, నెహ్రూ సెంటర్ తోపాటు వివిధ సెంటర్ లో బాంబు స్క్వాడ్ తనిఖీలు నిర్వహించారు అనుమానిత వ్యక్తుల పై ఆరా తీస్తూ. రైల్వే స్టేషన్ లో వున్న వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో మహబూబాబాద్ టౌన్, రూరల్ పోలీసులు మరియు బాంబు స్క్వాడ్సిబ్బందిపాల్గొన్నారు.



## గ్రామాల్లో ఘనంగా పోషణ పక్వాడ్ కార్యక్రమం



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): తిమ్మరాయిని పహాడ్ సెక్టార్ పరిధిలోని ఎల్లాయ గూడెం, కంది గడ్డ తండా, తిమ్మ రాయిని పహాడ్ గ్రామాలలోని అంగన్వాడి కేంద్రాలలో పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల మాట్లాడారు. సరైన పోషణ ఆరోగ్య తెలంగాణ లక్ష్యంతో పోషక లోపం లేని గ్రామాలను తీర్చిదిద్దడం కోసం అంగన్వాడీల ద్వారా గర్భిణి స్త్రీలకు, చిన్నపిల్లలకు పౌష్టిక ఆహారం అందించడంలో అంగన్వాడి కేంద్రాలు ముందు భాగాన నిలుస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణి స్త్రీలు చిన్న పిల్లల ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని,పరిసరాల పరిశుభ్రత పాటించాలని అవగాహన కల్పించారు. ఇంటిలో అనుకూలంగా అందుబాటులో ఉండే చిరుధాన్యాలను, ఆకుకూరలను కూరగాయలను ప్రదర్శన నిర్వహించారు.వాటి ద్వారా వచ్చే పోషక విలువల గురించి వివరించారు. మూడు సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. అంతేకాక చిన్నారులకు అన్నప్రాసన, అక్షరాభ్యాసం చిన్నారులతో తల్లులతో ప్రతిజ్ఞ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్, ఆయాలు, ఆశా కార్యకర్తలు, తల్లులు, చిన్నారులు, పాల్గొన్నారు.

## గీత కార్మికుడి కుటుంబానికి రూ. 25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి

**గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్**



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని బోజేర్వు గ్రామంలో తాటి చెట్టు పై నుంచి పడి చనిపోయిన దీకొండ నాగేశ్వర్ రావు గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం రూ. 25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ డిమాండ్ చేశారు. తాటి చెట్టు పై నుంచి పడి చనిపోయిన నాగేశ్వర్ రావు గౌడ్ మృత దేహం పై రమేష్ గౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర నాయకులు మద్దెల సాంబయ్య గౌడ్, దొమ్మటి పురుషోత్తం గౌడ్, కత్తి స్వామి గౌడ్, బండి రమేష్ గౌడ్, బోడిగె నరేందర్ గౌడ్, బుర్ర సుదర్శన్ గౌడ్, బోడిగె వెంకట్ గౌడ్, మేడి ప్రభాకర్ గౌడ్, సుధాకర్ గౌడ్, గండు రాజు గౌడ్, రామగోని రవి గౌడ్, మడూరి బుచ్చిరాములు గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# మీడియా సెంటర్ ప్రారంభం



## ఎన్నికల గ్రీవెన్స్ సెల్ ను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ప్రావీణ్య





వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 20 మేజర్ న్యూస్ (సూర్య)ఎన్నికల సంఘం నిబంధన ప్రకారం సీజ్ చేసిన వాటిని ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టం పోర్టల్ లో విధిగా నమోదు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ప్రావిణ్య పేర్కొన్నారు.బుధవారం హనుమకొండ కుడా కార్యాలయాల సముదాయ భవనంలో గల జిల్లా సహకార అధికారి కార్యాలయంలో ఏర్పాటుచేసిన జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ సెల్ ను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా గ్రీవెన్స్ సెల్ లోని స్ట్రాంగ్ రూమ్ రికార్డుల నిర్వహణ, పోలీస్ బందోబస్తు, జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ సెల్ లో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల పారదర్శకంగా నిర్వహణలో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టికల్ సర్వలెన్స్, బృందాలు పర్యవేక్షణలో స్వాధీనం చేసుకున్న డబ్బు మద్యం బంగారం తదితర వివరాలను పోర్టల్ లో సకాలంలో నమోదు చేయాలన్నారు. నిబద్ధతతో పనిచేస్తూ ప్రతి రోజు గ్రీవెన్స్ లో స్వీకరించినవాటిని నిబంధనల మేరకు పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి, డి ఆర్ డి ఓ కౌసల్యాదేవి, డిటిఓ విజయసారథి, అసిస్టెంట్ రిజిస్టర్ సుమలత, సీనియర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, జూనియర్ అసిస్టెంట్ అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ అందించాలి సీఎండీ వరుణ్ రెడ్డి



నర్సింహులపేట మార్చి 20 సూర్య మేజర్ న్యూస్: వ్యవసాయానికి క్రమం తప్పకుండా 24 గంటల విద్యుత్ అందించాలి సిఎండి వరుణ్ రెడ్డి వేసవికాలంలో పంటలు సాగు చేస్తున్న రైతులకు 24గంటల పాటు నిరంతర విద్యుత్తు అందించాలని తెలంగాణ స్టేట్ సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ సీఎం డి వరుణ్ రెడ్డి సూచించారు.బుధవారం మండలంలోని పెద్దనాగరం సబ్ స్టేషన్ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ట్రాన్స్ఫార్మర్లు సబ్ స్టేషన్లలో ఏవైనా మరమ్మతులు ఉంటే వెంట వెంటనే చేయాలన్నారు. వ్యవసాయానికి త్రీఫేస్ కరెంటు నిరంతరం అందించేలా చర్యలు తీసుకోవాలని ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్తులో అంతరాయం కలగకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎ నరేష్ ఎస్ ఈ, డిఈలు అనిల్, మధుసూదన్ ఏడీఏ లోక్ నాథ్ రెడ్డి .ఏఈలు పాండు అజయ్ పాల్గొన్నారు.

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగాం అర్బన్, మార్చి 20, సూర్య న్యూస్: పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్ వెలువడిన నేపథ్యంలో కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ ఆండ్ మానిటరింగ్ కమిటీ (ఎం.సి.ఎం.సి)ని అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ తో కలిసి ఈజిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను, ఎం.సి.ఎం.సి పనితీరుకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంటు ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎం.సి.ఎం.సి)ఏర్పాటు ద్వారా చెల్లింపు





వార్తలను గుర్తించడం, పత్రికల్లో ప్రచురించిన రాజకీయ ప్రకటనలు అభ్యర్థి ఎన్నికల వ్యయంలో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. శాటిలైట్ ఛానల్ లు, కేబుల్ నెట్వర్క్, సోషల్ మీడియా, ఈ పేపర్ లో ప్రకటనలు, బల్క్ ఎస్.ఎం.ఎస్, వాయిస్ మెసేజ్ లు, ఇతర ఆడియో-వీడియో విజువల్ మీడియాలతో సహా రాజకీయ ప్రకటనలను ఎం.సి.ఎం.సి నుంచి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే విడుదల చేయాల్సి ఉంటుందని ఈ సందర్భంగా కలెక్టర్ వెల్లడించారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు మీడియా సహకారం అందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఇంచార్జీ జిల్లా పౌర సంబంధాల అధికారి బండి పల్లవి, అడిషనల్ పౌర సంబంధాల అధికారి కె. శ్రీనివాస రావు, ఎం.సి.ఎం.సి బృంద సభ్యులు శ్రీధర్ సురునేని, కన్న పరశురాములు, మణి కుమార్, పాల్గొన్నారు.

# అంగన్ వాడి కేంద్రంలో పోషన్ పక్వాడ

భూపాలపల్లి రూరల్ ( రేగొండ), మార్చి 20, సూర్య న్యూస్ : భూపాలపల్లి జిల్లా గోరికొత్తపల్లి మండలం కొత్తపల్లి గ్రామ అంగన్ వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. అంగన్ వాడీ టీచర్ ప్రియాంక ఆధ్వర్యంలో గర్భిణీ, బాలింతల కు పౌష్టికాహారంపై





అవగాహన కల్పించారు. సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే అంగన్ వాడీ కేంద్రాల్లో అందించే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్ శ్రీలత, పలువురు లబ్దిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 21న పంచాయతీ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నాను జయప్రదం చేయాలి

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): 21 న పంచాయతీ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్బదాసి అశోక్ అన్నారు. బుధవారం మండలంలోని పాపయ్యపేట గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికులు గత ఏడు నుండి ఎనిమిది నెలల వరకు వేతనాలు లేకుండా చాలా దుర్భర పరిస్థితి ఎదుర్కొంటున్నారని అన్నారు. రాష్ట్రంలో గతంలో కూడా సమ్మె చేసిన తర్వాత వేతనాలు చెల్లింపులు జరగలేదని ఇప్పుడు కూడా ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు పంచాయతీ కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్లు పనులు చేయించుకుంటున్నారు తప్ప వేతనాలు చెల్లింపులు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఎవరూ కూడా పట్టించుకోవడంలేదని జిల్లాలో పెండింగ్ వేతనాలు తక్షణమే ఏడు నుండి ఎనిమిది నెలల వేతనాలు చెల్లించాలని, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, కారవార్ బిల్ కలెక్టర్ కు ప్రత్యేక స్టేటస్ ఇవ్వాలని కోరుతూ ఈ నెల 21న పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయం ముందు యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం



నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందుకు జిల్లాలోని పంచాయతీ కార్మిక వర్గం అంతా కూడా పెద్ద ఎత్తున తరలిరావాలని ధర్నాను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు కన్నం యాకయ్య, జన్ను శ్రీను, బొక్కల శ్యాం కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# సమీకృత జిల్లా కార్యాలయం తీరు మారేనా

### ఏఏ శాఖ ఎక్కడ ఉందో తెలిసే విధంగా

### సూచిక బోర్డు లేకపోవడం గమనార్హం

### ఉదయం 11:20 అయిన కార్యాలయాల్లోకి రాని అధికారులు

మహబూబాబాద్, టౌన్, మార్చి 20, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లాలో ఏ సమస్య వచ్చినా వెళ్ళేది జిల్లా కలెక్టర్ సమీకృత కార్యాలయానికె. జిల్లాల నుంచి వారి వారి సమస్యల కోసం విన్నవించు కోవడానికి వస్తుంటారు పోతుంటారు కార్యాలయాన్ని ప్రారంభించి సంవత్సరం పైన అవుతున్న కూడా వారి సమస్యల గోడు విన్నవించుకోవడానికి వస్తున్న వారికి జిల్లా కలెక్టర్ సమీకృత కార్యాలయంలో ఏ కార్యాలయం ఎక్కడుందో తెలియక సతమతమవుతూ కార్యాలయం చుట్టూ తిరిగి తిరిగి వచ్చి కార్యాలయం ఎక్కడుందో తెలుసుకోవడానికి కొంచెం సమయం పడుతుంది. ఇంత తిరిగి వచ్చినా చివరికి సంబంధితఅధికారి ఉంటాడో లేదో అన్న మీమాంసలో ప్రజలు ఉంటున్నారు. కలెక్టర్ సమీకృత కార్యాలయం మూడు ఫ్లోర్లల్లో మొత్తం 30 పైగా కార్యాలయాలు ఉండగా ఏ శాఖ ఎక్కడుందో అర్థం కాని పరిస్థితి నెలకొన్నది. సామాన్యుని పరిస్థితి దేవుడు ఎరుగు ఉన్నత చదువులు చదివిన వారికి కూడా శాఖ యొక్క కార్యాలయం తెలియని పరిస్థితి. గత పాత కలెక్టరేట్ భవనంలో ప్రతి ఒక్క శాఖ వివరాలతో కూడిన సూచిక బోర్డును ఏర్పాటు చేశారు. కానీ అన్ని హంగులతో ఏర్పడిన నూతన





జిల్లా కలెక్టర్ సమీకృత కార్యాలయంలో కనీసం సూచిక బోర్డు ఏర్పాటును మర్చిపోవడం గమనార్హం. ఇదంతా ఒక ఎత్తు అయితే ఉదయం 11:20 గంటలకు కలెక్టరేట్లోని వివిధ కార్యాలయాలకు వెళ్లినా ఖాళీ సీట్లు దర్శనమిస్తున్నాయి. సంబంధిత అధికారిని ఎప్పుడు వస్తాడని అడగగా గంట తర్వాత వస్తారని సమాధానం. జిల్లా కలెక్టరేట్ లోని అధికారులే సమయపాలన పాటించకపోతే ఇక సామాన్య ఉద్యోగుల పరిస్థితి చెప్పనక్కర్లేదు. కార్యాలయానికి రావడమే ఆలస్యంగా వచ్చి తిరిగి వెళ్లే సమయంలో మాత్రం కొంతమంది ఉద్యోగులు కార్యాలయ సమయానికి కంటే ముందుగానే వెళ్తున్నారు. కార్యాలయాలలో ఇప్పటికైనా మార్పు వస్తుందో వేచి చూడాలి.



# పిచ్చుకలను పరిరక్షించుకుందాం



### మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ భాస్కర్

హనుమకొండ టౌన్, మార్చి 20, మేజర్ న్యూస్ : ప్రపంచ పిచ్చుకల దినోత్సవ సందర్భంగా ఓరుగల్లు వైల్ లైఫ్ సొసైటీ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాలను మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ భాస్కర్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చూడడానికి చిన్న ప్రాణే అయినా జీవవైవిధ్యంలోతన వంతు పాత్రను పోషిస్తోన్న పిచ్చుకలు నగరాలు కాంక్రీట్ జంగిళ్ళగా మారడం మూలాన కనుమరుగయ్యే ప్రమాదం ఏర్పడిందన్నారు. కమ్యూనికేషన్ రంగంలో వచ్చిన విప్లవం వల్ల పెరుగుతున్న రేడియేషన్ వల్ల చిట్టి గువ్వలు బలవుతున్నాయన్నారు. అంతరిస్తున్న పక్షుల జాబితాలో ఉన్న పిచ్చుకలను సంరక్షించాలన్న లక్ష్యంతో ఏటా మార్చి 20న పిచ్చుకల సంరక్షణ దినంగా ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటున్నామని ఇదే స్ఫూర్తితో వరంగల్ వైల్ లైఫ్ సొసైటీ ఆధ్వర్యంలో పలు రకాల వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఆ సంస్థ నిర్వాహకులు శ్యామ్ సుందర్, నాగేశ్వర్ రావులను అభినందనలు అన్నారు. పర్యావరణాన్ని తన శక్తిమేరకు కాపాడే పిచ్చుకలను రక్షించేందుకు పక్షి ప్రేమికులు నడుం బిగించాల్సిన పరిస్థితి వచ్చిందని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రపంచ పిచ్చుకల దినోత్సవాన్ని పురస్కరించుకుని వాటి సంరక్షణ కోసం గిఫ్ట్ ఏ నెస్ట్ అనే కార్యక్రమాన్ని ప్రారంభిస్తునట్లు ప్రకటించారు.వేసవికాలం రానున్న తరుణంలో చెట్లన్ని ఎండిపోయి పక్షులకు ఆవాసం, తాగునీరు కరువయి వేలాది పక్షులు మృత్యువాత పడుతున్నాయని కాబట్టి వాటిని సంరక్షించడం కోసం ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సోదా కిరణ్, ఓరుగల్లు వైల్ లైఫ్ సొసైటీ బాధ్యులు శ్యామ్ సుందర్ శర్మ, నాగేశ్వర్ రావు, పర్యావరణ ప్రేమికులు తదితరులు పాల్గొన్నారు.

### పురుగు మందుల పిచికారి సమయంలో

## రైతులు జాగ్రత్తలు పాటించాలి



పరకాల, మార్చి 20, సూర్య న్యూస్ : పంట పొలాల్లో పురుగు మందులు పిచికారీ సమయంలో రైతులు జాగ్రత్తలు పాటించా లని ఎస్సార్ యూనివర్సిటీ అగ్రికల్చర్ విద్యార్థినీలు శ్రీలత, శరణ్య, భవాని, గాయత్రి, సింధూరావు, జోష్ణలు అన్నారు. బుధవారం నడికూడమండల కేంద్రంలోని పాత గ్రామ పంచాయతీ కార్యాలయంలో రైతులకు పంటలపై పిచికారి ఎలా చేయాలో ఎస్సార్ యూనివర్సిటి అగ్రికల్చర్ విద్యార్థినీలు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మందు ద్రావ ణం తయారు చేయడానికి శుభ్రమైన నీరు మాత్రమే వాడాలని, స్ప్రేయర్ లోని ఫిల్టర్లను, నాజీలను, పైపులను తరచుగా శుభ్రపరు చుకోవాలన్నారు.గ్రామీణ ప్రాంతంలోని నిరక్ష్యరాశ్యులైన రైతాంగం , రైతు కూలీలకు పంటలకు పురుగు మందుల పిచికారి సమయం లో సరైన అవగాహన లేకపోవడంతో జాగ్రత్తలపై ఏమాత్రం శ్రద్ధ పెట్టడం లేదని చెప్పారు. పురుగు మందుల పిచికారి సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకపోవటం వల్ల కొన్ని సందర్భాల్లో ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని వారు పేర్కొన్నారు. పంట పొలాల్లో పురుగు మందులు పిచికారి సమయంలో రైతులు జాగ్రత్తలు పాటించడం మంచిదని వారు తెలిపారు.

# వేంను కలిసిన ఇనగాల



పరకాల, మార్చి 20, సూర్య న్యూస్ : ప్రభుత్వ ప్రధాన సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని బుధవారం పరకాల నియోజకవర్గ ఇంచార్జ్ ఇనగాల వెంకట్రాంరెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా కూడా చైర్మన్‌గా నియమితులైన సందర్భం గా ఇనగాల వెంకట్రాం రెడ్డి వేం నరేందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో ఘనంగా సన్మానించారు.

# సిరి స్వచ్ఛంధ సంస్థ సేవలు అభినందనియం

## జిల్లా సంక్షేమ అధికారి కె.మధురిమ



హన్మకొండ టౌన్, మర్చి20, మేజర్ న్యూస్ : సిరి స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవలు అభినందనియం అని హన్మకొండ జిల్లా సంక్షేమ అధికారి కె.మధురిమ అన్నారు. సిరి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 3 నెలలు ఉచిత టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్ బహుకరణ కార్యక్రమం హన్మకొండలోని జ్యోతిరావ్ పూలె సొసైటి కాలనీలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా హన్మకొండ జిల్లా సంక్షేమ అధికారి కె.మధురిమ, లా కాలేజి రిటైర్డ్ ప్రొఫెసర్ పద్మ లు హాజరై సర్టిఫికెట్స్ ను పంపిణి చేశారు.ఈ సందర్భంగా మధురిమ మాట్లాడుతూ మహిళలు ఇలాంటి ఉచిత శిక్షణ కేంద్రాలను ఉపయోగించుకొని టైలరింగ్ లో ప్రావీణ్యం సాధించి ఆర్థికంగా నిలదొక్కుకోవాలని సూచించారు. సిరి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలు అభినందనీయం మనం బతకడమే కాదు పదిమందికి ఉపయోగపడే విధంగా సేవ చేయాలనే సంకల్పంతో సిరి స్వచ్ఛంద సంస్థ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అన్నారు.సిరి స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షులు డాక్టర్ పరికి సుధాకర్ మాట్లాడుతూ సిరి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఇప్పటికీ ఏడు సార్లు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనంతరం శిక్షణ పొందిన 22 మంది మహిళలకు సర్టిఫికెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో శెరిఫ ఉన్నిస, ప్రొఫెసరు కుమార స్వామి, దినకర్, మెరుగు బాబు, సుధామాధురి తదితరులు పాల్గొన్నారు.

# మీడియా సెంటర్‌ను ప్రారంభించిన కలెక్టర్

వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 20 మేజర్ న్యూస్ (సూర్య) జిల్లా కలెక్టరేట్లోని డిపిఆర్ ఓ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సెంటర్ , మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎంసీఎంసీ) ను వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి/ కలెక్టర్ పి. ప్రావీణ్య బుధవారం ప్రారంభించారు.పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని ఎప్పటికపుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కు అందించాలని సూచించారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎమ్ సి ఎమ్ సి కమిటీ ద్వారా చెల్లింపు వార్తలను





గుర్తించడం, ప్రచురణ , ముందస్తు అనుమతి లేకుండా ప్రకటనలను ప్రసారం చేయడం, సంబంధిత అభ్యర్థి ప్రచార వ్యయంలో వాటిని లెక్కించడం, సోషల్ మీడియాలో అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రకటనలకు వంటివి సకాలంలో ఆమోదం మంజూరు చేయాలని అన్నారు.వార్తాపత్రికలు, ఇ-పేపర్లు, టెలివిజన్ ఛానెల్లు, స్థానిక కేబుల్ నెట్వర్క్లు, సోషల్ మీడియా, మూవీ హౌస్లు, ఎస్ ఎమ్ ఎస్ లు మరియు ఇతర ఆడియో-వీడియో విజువల్ మీడియాలతో సహా ప్రకటనలను ఎమ్ సి ఎమ్ సి నుండి ముందస్తు అనుమతి పొందిన తర్వాత మాత్రమే ప్రసారం, విడుదల చేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.డిపిఆర్ ఓ ఆయుబ్ అలీ, ఆదనవు పీఆర్ ఓ ప్రేమలత, ఎలక్షన్ పర్యవేక్షకులు విశ్వ నారాయణ, రమేష్, ఎంసీఎంసి సభ్యులు శ్రీధర్, మెండు రవీందర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలలో బిజేపి అభ్యర్థి గెలుపు కొరకు సమాయత్తం కావాలి

## బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి

పరకాల, మార్చి 20, సూర్య న్యూస్: రానున్న పార్లమెంట్ ఎన్నికలలో బిజేపి అభ్యర్థి గెలుపు కొరకు సమాయత్తం కావాలని బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, హుజురాబాద్ నియోజకవర్గం ప్రబారి డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి అన్నారు. బుధవారం దామెర మండల కేంద్రంలో మండల అధ్యక్షులు జంగిలి నాగరాజు ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా డాక్టర్ పెసరు విజయచం దర్రెడ్డి హాజరైన్నారు. రాబోయే లోక్‌సభ ఎన్నికలలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఎన్నికల తయారీ, సంస్థాగత విషయాలపై కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి మాట్లా డుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ పార్లమెంట్ బిజేపి అభ్యర్థి గెలుపు కొరకు పటిష్టమైన ప్రణాళికతో పని చేయలన్నారు. దేశ వ్యాప్తంగా బిజేపి హవా ఉందని, తిరిగి కేంద్రంలోతప్పకుండా బిజేపి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు తెలియ చేయాలన్నారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు గురిజాల శ్రీరామ్ రెడ్డి, మాదారపు రతన్ కుమార్, గన్ను సతీష్, వేల్పుల రాజ్ కుమార్, పొగడాల మధుకర్, సిలువేరు చంద్ర కిరణ్, శ్రీనివాస్ రెడ్డి, సమ్మిరెడ్డి,



రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలు పాటించాలి

## జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ ప్రతినిధి, మార్చి20,మేజర్ న్యూస్ (సూర్య): ఎన్నికల నిబంధనల మేరకు ఎన్నికల కరపత్రాలు,ప్రచార సామాగ్రి ప్రింట్ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.బుధవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్, సంబంధిత అధికారులు, జిల్లాలోని ప్రింటింగ్ ప్రెస్ యజమానులతో కలిసి పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1951 లోని సెక్షన్ 127-అ ప్రకారం కరపత్రముల, గోడ పత్రికల, పోస్టర్ల తదితర ప్రచురణల గురించి గల నిబంధనలు పాటించాలని, ఎన్నికల ప్రచారం గురించి ముద్రించే కర పత్రములు, గోడ పత్రికలు, పోస్టర్లు, ఫ్లెక్సీ తదితర ముద్రించే వాటిపై తప్పనిసరిగా ముద్రించే వారి పేరు (ప్రచురణ కర్త), చిరునామా, ప్రతుల సంఖ్య మరియు ప్రింటర్ పేరు వాటిపై వుండాలనీ, పై వాటిని ముద్రించే ముందు ముద్రించే వ్యక్తి (ప్రచురణ కర్త) డిక్లరేషన్ రెండు ప్రతులను తనకు వ్యక్తిగతంగా తెలిసిన ఇద్దరు వ్యక్తుల సంతకములతో ప్రింటర్ కు ఇవ్వవలెనని, ముద్రణ అయిన తదుపరి అట్టి డిక్లరేషన్ ఒక ప్రతిని ముద్రించిన ప్రతితో యుక్తంగా రాష్ట్ర రాజధాని అయినచో ప్రధాన ఎన్నికల అధికారి, హైదరాబాద్ వారికి జిల్లా కేంద్రంలో ముద్రించబడినచో జిల్లా కలెక్టర్/ మెజిస్ట్రేట్ కు డిక్లరేషన్ ప్రతిని ముద్రించిన ప్రతితో యుక్తంగా సమర్పించాలని, ఏ రాజకీయ పార్టీ పోటీ చేసి అభ్యర్థి పై నిబంధనను ఉల్లంగించినచో (06) మాసముల వరకు జైలు శిక్ష లేదా (2వేల) రూపాయల వరకు జరిమానా లేదా రెండూను విధించబడునన్నారు. ప్రింట్ మీడియా ముఖ్యంగా వార్తా పత్రికలలో సరోగేట్ ప్రచురణలు అనగా ప్రత్యేకంగా ఒక రాజకీయ పార్టీలకు,అభ్యర్థులకు అనుకూలంగా వచ్చే వార్తా కథనాలు, సంపాదకీయాలు మొదలగు వాటిపై నిశిత పరిశీలన చేయుటకు భారత ఎన్నికల సంఘం సూచనలు జారీ చేయడం జరిగినది. ప్రజా ప్రాతినిధ్య చట్టము, 1951 లోని సెక్షన్ 77(1) ప్రకారం పై అట్టి వార్తా కథనాల ద్వారా జరిగే ఖర్చునుకూడా రాజకీయ పార్టీల / పోటీ చేసే అభ్యర్థుల ఎన్నికల వ్యయ ఖాతాలో నమోదు చేయవలసి వుంటుందన్నారు. అభ్యర్థి యొక్క అనుమతి లేకుండా ప్రకటనల వార్తా కథనాలు ముద్రించడం ప్రజా ప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 171ఏ ప్రకారం నిషేధమని ప్రింట్ మీడియా వారు ఎన్నికల ప్రచారానికి సంబంధించి ప్రత్యేకంగా ఏదేని అభ్యర్థి తరపున ప్రకటనలు ఇచ్చేందుకు గాను ముద్రించే వారి పేరు (ప్రచురణకర్త), మరియు ముద్రించిన ప్రకటన ప్రతిని సమర్పించాలని, జిల్లా స్థాయి మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, ఆధ్వర్యంలో ఏర్పాటుచేయడం జరిగినదన్నారు. కమిటీ మార్చి 13 న సుప్రీమ్ కోర్ట్ ఇచ్చిన ఉత్తర్వుల మరియు రాజ్యాంగం లోని ' ఆర్టికల్ 142 ప్రకారం ఏర్పాటు చేయడం జరిగినదని, ఈ కమిటీ ప్రింట్ మీడియా లో స్థానిక వార్తా పత్రికలు, మ్యాగజైన్లు, కరపత్రములు మరియు



పోస్టర్లపై పర్యవేక్షణ వుంటుందన్నారు. అదే విధంగా ఎలక్ట్రానిక్ మీడియా అనగా రేడియో, టీవీ చానెళ్ళు, కేబుల్ నెట్ వర్క్, సోషల్ మీడియా వాటిపై పర్యవేక్షణ వుంటుందన్నారు..ఎలక్ట్రానిక్ మీడియా కు సంబంధించి ప్రకటనలకు గాను ప్రసారం చేయబోయే వాటి వ్రాత ప్రతులు మరియు సిడి రెండు చొప్పున కమిటీకి ఆమోదం గురించి (72) గంటల ముందు సమర్పించి అనుమతి తీసుకోవాలన్నారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో అన్ని విభాగాల వారీగా ఎన్నికల సంఘం సూచనల ప్రకారం పకడ్బందీ చర్యలు తీసుకుంటు న్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో డిస్టిక్ ఎక్స్పెండిచర్ కమిటీ నోడల్ ఆఫీసర్ (డిసిఓ) వెంకటేశ్వర్లు, జడ్పీ డిప్యూటీ సీఈఓ నర్మదా, డి పి ఆర్ ఓ రాజేంద్రప్రసాద్, ప్రింటర్స్ వీరభద్రా చారి, యాకుబ్ రెడ్డి, రామకృష్ణ, నాగార్జున, రమేష్, రాజు, వి ఎన్ చారి తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్

## నిబంధనలను ఖచ్చితంగా అమలుపరచాలి

జనగామ అర్బన్, మార్చి 20 ,సూర్య న్యూస్: పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధనలను కఠినంగా అమలు పరచాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కలెక్టరేట్ లో ని సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ లో





భాగంగా ఎఫ్.ఎస్.టి.,ఎస్.ఎస్.టి.,వి.ఎస్.టి. టీమ్ ల నిర్వహణ తీరును కలెక్టర్ సమీక్షించారు. ముందుగా ఎన్నికల విధులపై పవర్ పాయిం ట్ ప్రజంటేషన్ నిర్వహించి అధికారులకు అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ మాట్లాడుతూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పై పూర్తి స్థాయిలో అవగాహన పొందితేనే కఠినంగా అమలు పరచ గలుగుతామన్నారు.ఫ్లైయింగ్ సర్వలేన్స్, స్టాటిస్టికల్ సర్వలేన్స్, వీడియో సర్వలేన్స్ బృందాల పర్యవేక్షణ పటిష్టంగా ఉండాలన్నారు. ఒక రోజులో 24/7 గా



3విడతలుగా విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు సమయపాలన తప్పనిసరిగా పాటించాలన్నారు.సి-విజిల్ యాప్ ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదును స్వీకరించి రిజిస్టర్ లో నమోదు చేస్తూ చర్యలు తీసుకోవాలన్నారు.డబ్బు, మద్యం పంపిణీ అవుతున్నట్లు, అక్రమంగా తరలిస్తున్నట్లు నిర్ధారించుకున్న తర్వాతనే వారిపై కఠిన తరంగా వ్యవహరిస్తూ ఎఫ్.ఐ.ఆర్. బుక్ చేయాలన్నారు. ఎన్నికలలో ప్రతి ఒక్కటీ సూక్ష్మ స్థాయిలో పరిశీలన జరగాలన్నారు.ఎన్నికల విధులలో నిర్లక్ష్యం తగదని, ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలన్నారు. సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్, రెవిన్యూ అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, జనగామ, ఘన్పూర్ (స్టేషన్) ఆర్డీఓ లు కొమరయ్య, వెంకన్న , జడ్పి సి.ఈ.ఓ. అనిల్ కుమార్, కలెక్టరేట్ ఏ.ఓ.రవీందర్, ఎలక్షన్ పర్యవేక్షకుడు శ్రీనివాసరావు ఈ.డి.ఎం.దుర్గా రావు, ఎఫ్.ఎస్టీ, ఎస్.ఎస్టీ, వి.ఎస్టీ బృందాల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతి ఓటరు ఓటు హక్కును వినియోగించుకోవాలి




### జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య

### ఫాదర్ కొలంబో మెడికల్ కళాశాలలో స్వీప్ ద్వారా

### ఓటరు అవగాహన కార్యక్రమం

వరంగల్ జిల్లా ప్రతినిధి మార్చి 20 మేజర్ న్యూస్ (సూర్య)సార్వత్రిక ఎన్నికలు నిర్వహించనున్న వేల నమోదైన ప్రతి ఓటరు ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు.వరంగల్ నగరంలోని ఉర్సు గుట్ట రోడ్ ప్రాంతంలో గల ఫాదర్ కొలంబో మెడికల్ కళాశాలలో స్వీప్-2024 (సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్) ఓటరు చైతన్యం కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అనేది ఆయుధం అని, ఇప్పటికే ఓటు హక్కు పొందిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగిం చుకోవాలని, 01.01.2024 లోగా 18 సం.లు నిండిన వారు విధిగా ఎపిక్ కార్డ్ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు, మే 13వ తేదీన లోక్ సభ ఎన్నికల పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ఓటర్లను ప్రలోభాలకు గురిచేయడం ఎన్నికల సందర్భంలో అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే సి-విజిల్ ఆప్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చునని, ఎన్నికలు నిష్పక్షపాతంగా పారదర్శకంగా జరగడానికి ప్రతి ఒక్కరి సహకారం అవసరం అని ఈ సందర్భంగా కలెక్టర్ అన్నారు.ఈ సందర్భంగా కళాశాల విద్యార్థుల చేత పెద్దఎత్తున మానవహారం, ఎన్నికల ప్రతిజ్ఞ నిర్వహింపజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్వీప్ నోడల్ అధికారి భాగ్యలక్ష్మి, కళాశాల డైరెక్టర్ తరుణ్ రెడ్డి, ప్రిన్సిపల్ డా. సంధ్యారాణి మెడికల్ విద్యార్థులు,తదితరులు, పాల్గొన్నారు.





## ప్రపంచ పిచ్చుకల దినోత్సవం

పెద్దవంగర సూర్యప్రతినిధి మార్చి 20 (మేజర్ న్యూస్): ఈరోజు ప్రపంచ పిచ్చుకల దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 20న జరుపుకుంటారు. పిచ్చుకలూ, జనావాసాల్లో ఎక్కువగా కనిపించే పక్షులు .వాటి మనుగడకు వాటిల్లుతున్న ముప్పు గురించి జనాల్లో అవగాహన పెంచడం దీని వెనుక ఉన్న ఆశయం.పెద్దవంగర ఉన్నత పాఠశాల ఎర్త్ లీడర్స్ , గైడ్ టీచర్ కె .శ్రీధర్ ఆద్వర్య లో కొన్ని పిచ్చుక గూళ్లను తయారు చేసి వాటిని పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేశారు.ఎండా కాలం వస్తుంది కాబట్టి పక్షుల కోసం వాటర్ ఫీడర్ లను కూడా తయారు చేసారు. ప్రదానొపద్యాయులు బుధరపు శ్రీనివాస్ మాట్లాడుతూ అందరు ఇలాంటివి తయారు చేసి మీ ఇళ్లల్లో పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు రాజ లింగమ్, సదయ్య, తఖీ పాషా, యాకన్న, అంజయ్య, వెంకన్న, గౌరీ శంకర్ ,విజయ్,షౌకత్ అలీ, శ్రీనివాస్ సువర్ణ, కరుణ, హైమ పాల్గొన్నారు.

## కూలీకి పోతే ప్రాణం పోయే

## విద్యుత్ షాక్ తో కూలీ మృతి



కేసముద్రం,మార్చి 20, మేజర్ న్యూస్ (సూర్య): వ్యవసాయ బావిలో పూడిక తీసేందుకు పోయిన ఓ కూలీ విద్యుత్ షాక్ తో మృతి చెందిన సంఘటన మండలంలోని బేరువాడ గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం...బేరువాడ గ్రామానికి చెందిన ఓ రైతు వ్యవసాయ బావిలో వడ్డెరి వారు క్రేన్ సహాయంతో పూడిక తీత పనులు చేస్తుండగా అదే గ్రామానికి చెందిన బానోత్ రమేష్ అనే వ్యక్తి పూడికతీత పనులు చేసేందుకు కూలీగా వెళ్ళాడు. వ్యవసాయ బావిలో పూడిక తీస్తున్న క్రమంలో క్రేన్ కు విద్యుత్ సరఫరా కావడంతో రమేష్ విద్యుత్ షాక్ కు గురై బావిలో పడి అక్కడికక్కడే మృతి చెందాడు.కాగా రమేష్ మృతి విషయమై బుధవారం సాయంత్రం వరకు సైతం పోలీసులకు ఫిర్యాదు చేయలేదని సమాచారం.మృతునికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నట్లు తెలిసింది.

# కేసముద్రం మండల అభివృద్ధికి నిధులు మంజూరి చేయండి



### కేసముద్రం మండలాన్ని సర్వతోముఖాభివృద్ధి చేయండి

### సీఎం,ప్రభుత్వ వ్యవహారాల సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కి వివిధ పార్టీల నాయకుల వినతి

కేసముద్రం,మార్చి 20, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండల అభివృద్ధి కొరకు వివిధ పథకాల కింద నిధులు మంజూరి చేసి, కేసముద్రం మండలాన్ని సర్వతోముఖాభివృద్ధి చేయాలని కోరుతూ సీపీఎం,సీపీఐ,బిజెపి, కాంగ్రెస్,బీఆర్ఎస్,రాష్ట్ర ముఖ్యమంత్రి,ప్రభుత్వ వ్యవహారాల సలహాదారు లు వేం నరేందర్ రెడ్డిని హైదరాబాద్ లోని ఆయన స్వగృహంలో బుధవారం కలిసి వినతి పత్రం అందజేశారు.కేసముద్రం మండలానికి చెందిన వేం నరేందర్ రెడ్డి సీఎం, ప్రభుత్వ వ్యవహారాల సలహాదారులుగా ఉన్నత పదవిలో ఉన్నందుకు తాము ఎంతగానో గర్విస్తున్నామని,తమ ప్రాంతానికి చెందిన సహృదయుడు వేం నరేందర్ రెడ్డి కి అత్యున్నత పదవి లభించడం పట్ల ఆయా పార్టీల నాయకులు సంతోషం వ్యక్తం చేస్తూ, శుభాకాంక్షలు తెలిపి, కేసముద్రం మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి కేసముద్రం మండలం పై చెరగని ముద్ర వేయాలని కోరారు.ఈ సందర్భంగా ఇనుగుర్తి పీహెచ్సీకి అనుసంధానించ బడిన కల్వల,అమీనపురం గ్రామాలను కేసముద్రం పీహెచ్సీ కి మార్చాలని, తొర్రూర్ కు మార్చబడిన ఏ ఎల్ ఓ కార్యాలయం ను మహబూబాబాద్ కు గాని, కేసముద్రం గాని మార్చాల ని, ప్రస్తుతం నిరుపయో గంగ ఉన్న పాత బస్ స్టాండ్ ను ఆధునికరించి ప్రయాణీ కుల అవసరా లకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని, ఉప్పరపల్లి లోని వట్టివాగు, సబ్బి కుంట చెరువు,ఊర చెరువులకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా నీటి సరఫరా చేసి భూగర్భ జలాలను పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని,అమీనాపురంలో గల ప్రయివేటు బిల్డింగ్ లో నిర్వహిస్తున్న బి.సి వెల్ఫేర్ హాస్టల్ (జ్యోతిరావు పూలే లే) భవనంలో విద్యార్థుల కు సరియైన వసతులు లేక ఇబ్బందులు పడుతు న్నందున నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని కోరారు.ప్రస్తుతం ఉన్న సబ్ స్టేషన్ (దన్న సరి) ద్వారా విద్యుత్ సరఫరా లో అంతరాయం జరుగుతు న్నదని,విద్యుత్ సరఫరా అంతరాయాన్ని నివారించుటకు నూతన సబ్ స్టేషన్ మంజూరు చేయించాలని,ఆంధ్రా మిల్ నుండి బస్టాండ్ వరకు గల బైపాస్ రోడ్డును డబుల్ రోడ్డుగా ఉన్నతీకరించా లని,పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన మండల కేంద్రంలో అగ్ని ప్రమాదాలు జరిగిన సందర్భంలో జిల్లా కేంద్రం నుండి అగ్నిమాపక వాహనం వచ్చేసరికి ప్రాణ ఆస్తి నష్టాలు భారీగా జరిగిన సంఘటనలు ఉన్నాయని అందువల్ల మండల కేంద్రానికి అగ్నిమాపక కేంద్రాన్ని మంజూరీ చేయించాలని కోరారు. దీంతో పాటు సబ్ స్టేషన్ తండా నుండి జూనియర్ కళాశాల వరకు, అమీనపురం బి.సి కాలనీ నుండి కోరుకొండపల్లి క్రాస్ రోడ్డు వరకు సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ను ఏర్పాటు చేయించాలని,చిన్న పిల్లల మానసిక ఉల్లాసానికి గాను మండల కేంద్రంలో ఒక చిల్డ్రన్ పార్క్ ను ఏర్పాటు చేయించాలని,కాట్రపల్లి గ్రామంలో గల కాకతీయుల నాటి శివాలయం శిథిలావస్థలో ఉన్నందున అట్టి శివాలయనికి ఎండోమెంట్ ద్వారా నిధులు కేటాయించి జీర్ణోద్ధరణ చేయించాలని,ప్రస్తుతం ఉన్నటువంటి వ్యవసాయ మార్కెట్ కు వ్యవసాయ ఉత్పత్తులు అధికంగా రావడం వలన రైతులు, పరిసర ప్రాంత ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అందువల్ల మరో ప్రాంతంలో ఆధునిక వ్యవసాయ మార్కెట్ ను నిర్మాణం చేయించగలరని, ఉప్పరపల్లి ఊర చెరువు నుండి దన్నసరి మల్లికార్జు న దేవాలయం వరకు ఉన్న రోడ్డును అభివృద్ధి చేయించాలని, బేరువాడ నుండి పెనుగొండ వరకు వెళ్ళే రోడ్డును, కోరుకొం డపల్లి క్రాస్ నుండి ఇంటికన్నే వరకు ఉన్నటువంటి మెటల్ రోడ్డు ను బి.టి రోడ్డుగా అభివృద్ధి చేపించాలని, మండల కేంద్రంలో క్రీడా ప్రాంగణం (స్టేడియం) లేక క్రీడాకారులు క్రీడలను నిర్వహించుటకు సరియైన స్థలం లేకపోవడం వలన ఇబ్బందులు పడుతున్నారని, స్టేడియం నిర్మాణానికి తగిన స్థలంను కేటాయించి తగినన్ని నిధులను మంజూరీ చేయించగ లరని,కేసముద్రం మండల కేంద్రంలో ఉన్నటువంటి డి.సి.సి. బ్యాంక్ కు పక్కా భవన నిర్మాణానికి నిధులు మంజూరీ చేయగలరని, గత పాలకుల నిర్లక్ష్యం వలన సగంలో నిలిచిపోయిన అంబేద్కర్ భవనాన్ని పూర్తి చేయుటకు గాను తగినన్ని నిధులు మంజూరు చేసి కేసముద్రం మండలాన్ని అభివృద్ధి చేయాలని సీఎం, ప్రభుత్వ వ్యవహారాల సలహాదారులు వేం నరేందర్ రెడ్డి కి ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు మార్తినేని పాపారావు, బిజెపి నాయకులు పొదిల నరసింహారెడ్డి, సీపీఐ నాయకులు చొప్పరి శేఖర్, బీఆర్ఎస్ నాయకులు గుగులోత్ వీరు నాయక్, ముత్యాల శివకుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిదురాల వసంతరావు తదితరులు ఉన్నారు.



## క్రీడాకారులకు అండగా ఉంటా..

### బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ రావు

ములుగు సూర్యప్రతినిధి మార్చి 20 (మేజర్ న్యూస్): క్రీడాకారులకు అండగా నిలుస్తానని టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాక నెంబర్ లక్ష్మణ రావు అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో ములుగు ఎంపీపీ గంద్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ యూత్ విద్యార్థులకు, క్రికెట్ క్రీడాకారులకు బుధవారం ఏర్పాటు చేసిన క్రికెట్ కిట్ల పంపిణీ కార్యక్రమనికి ముఖ్య అతిధి గా హైదరాబాద్ క్రికెట్ కమిటీ మెంబెర్, బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ రావు హాజరయ్యారు. అనంతరం క్రికెట్ క్రీడాకారులకు క్రికెట్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ రావు మాట్లాడుతూ ముందుగా ఇంత మంచి కార్యక్రమం చెప్పట్టినందుకు ములుగు ఎంపీపీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఆటలు మనకు ఆహ్లాదాన్ని ఇస్తాయి, ఆరోగ్యాన్నికి చాలా మంచిది క్రీడల్లో ఆసక్తి కనబరిచే వారికి ముఖ్యంగా క్రికెట్ లో మంచిగా రాణించే వారికి ఎల్లవేళలా తోడుగా అండగా ఉంటానని తెలిపారు. ములుగు ఎంపీపీ మాట్లాడుతూ యూత్ విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడాలలో కూడా ప్రతిభ కనబర్చాలని ప్రతిభ వున్నవారికి మంచి ప్రోత్సాహాన్ని ఇస్తూ అండగా గంద్రకోట కుటుంబం ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా క్రికెట్ లో ప్రతిభ వున్న వారిని ఉన్నత స్థాయిలో వుండే విధంగా తోడ్పడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా మాజీ గ్రంధాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ప్రదీప్ రావు, పాలేపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# వైన్ షాపులపై పర్యవేక్షణ కరువు



### పట్టించుకోని ఎక్సైజ్ జిల్లా శాఖ అధికారులు

ఖానాపూర్ మర్చి 20, సూర్య న్యూస్: ఖానాపూర్ మండలంలో ఏర్పాటు చేసిన వైన్ షాప్ యజమానుల తీరుతో మండల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. జిల్లా అధికారులు వైన్ షాప్ లపై పర్యవేక్షణ లేకపోవడం తో వైన్ షాప్ యజమానులు ఇష్ట రీతిగా వ్యవహరించడంతోపాటు, మద్యం అమ్మకాలపై ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్నారు. మద్యం అమ్మకాలే ముఖ్య భూమికగా పోషించి సాధారణ ప్రజలపై భారం మోపి వారి జేబులకు చిల్లు పెడుతున్నారు. నిబంధనల పై అవగాహన లేకుండా వైన్ షాప్ కొనసాగించడంపై డివిజన్ అధికారులను వివరణ కోరేందుకు చరవాణి లొ ప్రయత్నించగా కనీసం స్పందించే పరిస్థితుల్లో వారు లేకపోవడం విడ్డూరం. ఇదిలా ఉండగా అశోక్ నగర్ లో ఏర్పాటు చేసిన వైన్స్ షాపు నిబంధనలకు విరుద్ధంగా సమయపాలన లేకుండా మద్యం విక్రయిస్తున్న ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడం వెనక ఉన్న ఆంతర్యం ఏమిటి అని మండల ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. నిబంధన ప్రకారం ప్రభుత్వం సూచించిన సమయంలోనే మద్యం విక్రయించాల్సి ఉంటుంది. కానీ మద్యం షాప్ యాజమాన్యం సంపాదన ధ్యేయంగా పెట్టుకొని అర్ధ రాత్రి వేళలో కూడా మద్యం విక్రయాలు చేస్తూ జేబులు నింపుకుంటున్నారు. బెల్టు షాపులకు సమయపాలన లేకుండా మద్యం విక్రయించడం పై ఉన్నతాధికారులు చూస్తున్న ప్రేక్షక పాత్ర పోషించడం వెనుక మతలబు ఏమై ఉంటుందని సందిగ్ధంలో ప్రజలు ఉన్నారు. ఇదంతా వ్యవహారం చూస్తున్న కానీ జిల్లా అధికారులు కనీసం కన్నెత్తి కూడా చూడకపోవడం ఆశ్చర్యం. వైన్ షాప్ నిర్వాహకుల తీరుతో పారిశుధ్య లోపం నిలువెత్తు నిదర్శనంగా మారింది. రోడ్డుపై వేస్తున్న బీరు బాటిల్ తో సహా క్వార్టర్ సీసాలు ప్రయాణికులకు ప్రమాదాలుగా మారాయి. ప్రమాదాలు జరిగితే తప్ప జిల్లా అధికారులు పట్టించుకుంటారా అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైన్ షాప్ సమీపంలో ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం మందుబాబులకు అడ్డాగా మారింది.. పల్లె ప్రకృతి వనంలో మొక్కలు తప్ప మందుబాబులు తాగిన క్లాసులు, బీరు బాటిల్లు, వాటర్,క్వార్టర్ సీసాలు.. దర్శనమిస్తున్నాయి. సంబంధిత అధికారులు పట్టించుకోని నిబంధన ఉల్లంఘిస్తున్న వైన్ షాప్ యజమానులపై తగు చర్యలు తీసుకొని మందుబాబులకు, ప్రజలకు అండగా నిలవాలని కోరుతున్నారు..